క్లుప్తంగా

నల్లా బిల్లు చెల్లించాలి

సూర్యాపేట : సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని గృహ యజమానులు ఇంటి నల్లా కనెక్షన్ బిల్ బకాయిలను మున్సిపల్ కార్యాలయంలోని కౌంటర్‌లో, సంబంధిత బిల్ కలెక్టర్లకు చెల్లించి రసీదు పొందాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గురువారం తెలిపారు. బకాయిలు చెల్లించనిచో నల్లా కలెక్షన్ శాశ్వతంగా తొలగిస్తామని ఆయన పేర్కొన్నారు.

పట్టుబడిన వాహనాల వేలం



వాహనాల వేలం నిర్వహిస్తున్న జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మణ్‌నాయక్

తుంగతుర్తి : తనిఖీల్లో పట్టుబడిన వాహనాలకు మండల కేంద్రంలోని ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో గురువారం వేలం పాట నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ లక్ష్మణ్ నాయక్ మాట్లాడారు. 24 ద్విచక్ర వాహనాలకు వేలంపాట నిర్వహించగా 20 వాహనాలను వేలంలో పలువురు దక్కించుకున్నారని తెలిపారు. ఈ వేలం పాట ద్వారా ఎక్సైజ్ శాఖకు రూ.3.81 లక్షల ఆదాయం వచ్చినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ రజిత, ఎస్‌ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సబ్‌స్టేషన్‌లో 8ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని దూపహాడ్ సబ్‌స్టేషన్‌లో 5ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్ స్థానంలో 8ఎంవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను శుక్రవారం ఏర్పాటు చేస్తున్నట్లు విద్యుత్ ఏఈ రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడారు. సబ్ స్టేషన్ పరిధిలోని దూపహాడ్, లింగాల, న్యూబంజారాహిల్స్ తండా, జల్మాలకుంట తండా, చినగారకుంట తండా, చిన సీతారాంతండా తదితర గ్రామాలకు ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

సేంద్రియ ఎరువు తయారీ



గూడెపుకుంట తండాలో సేంద్రియ ఎరువు తయారు చేస్తున్న సిబ్బంది

పెన్‌పహాడ్ : అలంకారప్రాయంగా సెగ్రిగేషన్ షెడ్లు అనే శీర్షికన సాక్షిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మండలంలోని గ్రామాల్లో సెగ్రిగేషన్ షెడ్లను గురువారం శుభ్రం చేయించారు. సెగ్రిగేషన్ షెడ్లలో సేంద్రియ ఎరువుల తయారీకి చర్యలు చేపట్టారు.

యువతి అదృశ్యం.. కేసు నమోదు

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని ఏపూరు గ్రామానికి చెందిన ఓ యువతి రెండు రోజులుగా కనిపించడం లేదు. దీంతో ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. ఏపూరు గ్రామానికి చెందిన గుండ్లపల్లి ఉప్పలయ్య కుమార్తె శిరీష (20) బుధవారం కిరాణా దుకాణానికి వెళ్తున్నానని చెప్పి ఇంట్లో నుంచి వెళ్లింది. కానీ తిరిగి ఇంటికి రాకపోవడంతో తల్లిదండ్రులు చుట్టుపక్కల వెతికారు. అయినా జాడ లేకపోవడంతో గురువారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. యువతి తండ్రి గుండ్లపల్లి ఉప్పలయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు స్టేషన్ హౌస్ ఆఫీసర్ రత్నావత్ శంకర్ నాయక్ తెలిపారు.

తుంగతుర్తి ఏపీఎంగా రాంబాబు



తుంగతుర్తి : తుంగతుర్తి ఏపీఎంగా కొమ్ము రాంబాబు గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో తుంగతుర్తి ఏపీఎంగా పనిచేసిన నర్సింహ బదిలీపై వెళ్లగా ఆయన స్థానంలో నూతన ఏపీఎంగా రాంబాబు నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామాల్లో మహిళా సమాఖ్యల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. సకాలంలో ధాన్యం కొనుగోళ్లు జరిగేలా చూస్తామని పేర్కొన్నారు.

కమిటీలను పారదర్శకంగా ఏర్పాటు చేయాలి

నాగారం : రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలను పార్టీలకు అతీతంగా పారదర్శకంగా ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి కడియం కుమార్ అన్నారు. గురువారం నాగారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఇళ్లు లేనివారిని గుర్తించి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని కోరారు. ఆయనతో పాటు సీపీఎం నాయకులు గుడపూడి వెంకటేశ్వర్లు, కండె భిక్షం, దేవరకొండ యాదగిరి, మల్లయ్య, మారయ్య, వెంకన్న, మహేందర్, స్వరూప, పద్మ, యాదమ్మ, అంజయ్య, సోమయ్య, ఎల్లాగౌడ్, బయ్యన్న, కృష్ణ తదితరులు ఉన్నారు.

కేంద్రాలకు చేరుతున్న ధాన్యం



ధాన్యంతో నిండిన జాజిరెడ్డిగూడెంలోని సబ్‌మార్కెట్ యార్డు



యార్డు నిండటంతో ఆరుబయట పోసిన ధాన్యం కుప్పలు

- జాజిరెడ్డిగూడెం మండలంలో ఒక కొనుగోలు కేంద్రం ప్రారంభం
- మిగిలిన కేంద్రాలను కూడా వెంటనే ప్రారంభించాలని కోరుతున్న రైతులు

అర్వపల్లి : వానాకాలం సీజన్‌కు సంబంధించి కొనుగోలు కేంద్రాలు అప్పుడే ధాన్యంతో నిండిపోతున్నాయి. ఈసారి ముందుగా సాగుచేసిన వరిచేల కోతలు మొదలయ్యాయి. కాగా ఆలస్యంగా సాగుచేసిన వరిచేలు మరో 10 రోజులకు కోతకు రానున్నాయి. ఇప్పటికే జాజిరెడ్డిగూడెం మండల కేంద్రంలోని వ్యవసాయ సబ్ మార్కెట్‌యార్డు ధాన్యంతో నిండిపోగా ఆరుబయట కుప్పలు పోశారు. అలాగే వివిధ గ్రామాల్లో కూడా కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తెచ్చిపోస్తున్నారు.

ఈసారి 22 కేంద్రాల ఏర్పాటు..

జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా ఈసారి 22 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇందిరా క్రాంతిపథం ఆధ్వర్యంలో 14, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 5, రైతు సంఘాల ఆధ్వర్యంలో 2, ఎన్‌డీసీఎంఎస్ ఆధ్వర్యంలో 1 చొప్పున ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. కాగా వీటిలో ఈసారి ప్రత్యేకంగా జాజిరెడ్డిగూడెం, కొమ్మాలలో సన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. తిమ్మాపురం గ్రామంలోని కొనుగోలు కేంద్రాన్ని గురువారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ ప్రారంభించారు. మిగిలిన కేంద్రాలు ప్రాంభం కావాల్సి ఉంది. మూడు రోజుల నుంచి కొన్ని ప్రాంతాల్లో వర్షాలు పడుతుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు.

కొనుగోళ్లను ప్రారంభించాలి



“వరిచేను కోయించగా 400 బస్తాల ధాన్యం అయ్యింది. ఆ ధాన్యాన్ని జాజిరెడ్డిగూడెంలోని కొనుగోలు కేంద్రంలో పోశాను. కానీ కొనుగోళ్లు ఇంకా ప్రారంభం కాలేదు. వెంటనే కొనుగోళ్లను ప్రారంభించాలి. వర్షాలకు ధాన్యం తడిసే అవకాశం ఉండడంతో భయంగా ఉంది.

– బోయపల్లి నర్సయ్య, రైతు, జాజిరెడ్డిగూడెం

ఈ సీజన్‌లో 22 కేంద్రాలు ఏర్పాటు



“ఈసారి జాజిరెడ్డిగూడెం మండల వ్యాప్తంగా 22 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. ఇందులో జాజిరెడ్డిగూడెం, కొమ్మాలలో ప్రత్యేకంగా సన్నధాన్యం కొనుగోలుకు రెండు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది. వరిచేలు కోయగానే రైతులు ధాన్యాన్ని శుభ్రం చేసి ఆరబెట్టి కేంద్రాలకు తేవాలి. ఇలా తెస్తేనే ప్రభుత్వ మద్దతు ధర దక్కుతుంది.

– జక్కర్తి శ్రీనివాసులు, మండల నోడల్ అధికారి

ధరలను అదుపు చేయడంలో విఫలం



తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న నాయకులు

మద్దిరాల : నిత్యావసరాల ధరలను అదుపు చేయడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి అన్నారు. నిత్యావసరాల ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా గురువారం మండల కేంద్రంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేశారు. ధరలను తగ్గించాలని కోరుతూ తహసీల్దార్ అమీన్‌సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు కల్లెపల్లి భాస్కర్, పూలోజు సైదులు, పాల్వాయి కవిత, బ్రహ్మం, మీనయ్య, మోష, ధనమ్మ, కన్నె వీరన్న, ఉబ్బని వీరయ్య, వెంపటి మల్లయ్య, ఎల్లయ్య, వీరయ్య, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

డీసీసీబీ మాజీ చైర్మన్ సోమిరెడ్డికి సన్మానం



సోమిరెడ్డి, ఎమ్మెల్యే సామేల్, చెవిటి వెంకన్నను గజమాలతో సన్మానిస్తున్న కాంగ్రెస్ నాయకులు

అర్వపల్లి : డీసీసీబీ మాజీ చైర్మన్ బీరవోలు సోమిరెడ్డి కాంగ్రెస్‌లో చేరడంతో గురువారం ఆయనతోపాటు ఎమ్మెల్యే మందుల సామేల్, డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్‌లను అర్వపల్లిలో కాంగ్రెస్ నాయకులు గజమాల, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు సామ అభిషేక్ రెడ్డి, యూత్‌కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుడిపల్లి మధుకర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ అవిలయ్య, నిద్ర సంపత్, బైరబోయిన మహరాజు, సైదులు, వెంకటస్వామి, బద్దం యాదగిరి, దిర్శనపు కృష్ణమూర్తి, సురేందర్, ఎడ్ల సైదులు, బోయపల్లి రవి, పిట్టల జాని, పిట్టల సైదులు, బోయపల్లి సైదులు, ఆవుల విక్రం, సందీప్, గణేష్, అన్వర్ పాల్గొన్నారు.

గాలికుంటు నివారణ టీకాలు

అర్వపల్లి : పశువులకు వ్యాధులు సంక్రమించకుండా ప్రభుత్వం వేసే టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ అర్జున్ కోరారు. కాసర్లపహాడ్‌లో గురువారం పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాల శిబిరం నిర్వహించారు. పశువులకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో వీఎల్‌ఓ పద్మ, గోపాలమిత్రలు లింగయ్య, సురేందర్, అర్జున్, యాకయ్య పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



మామిడాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ హరిప్రసాద్



తుంగతుర్తి : అన్నారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీడీఓ శేషుకుమార్

తిరుమలగిరి : రైతులు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని తహసీల్దార్ హరిప్రసాద్ కోరారు. గురువారం మామిడాల గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఏపీఎం మధుసూదన్, ఎంపీడీఓ లాజర్, ఈఓ నాగేశ్వరరావు, సీసీలు విజయలక్ష్మి, ఇద్దయ్య, సంఘ బంధం అధ్యక్షురాలు గజ్జి మమత, మహిళా సంఘంనాయకులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని ఎంపీడీఓ శేషుకుమార్ అన్నారు. అన్నారంలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం రాంబాబు, సీసీ యాదగిరి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొంగరి గోవర్ధన్, తిరుమలప్రగడ కిషన్‌రావు, మహిళా సంఘం కమిటీ సభ్యులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పూలమ్మ మృతి సీపీఎంకు తీరనిలోటు



మాట్లాడుతున్న మల్లు నాగార్జున్‌రెడ్డి

మద్దిరాల : సీపీఎం నాయకురాలు పూలమ్మ మృతి పార్టీకి తీరనిలోటని సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. గురువారం గోరెంట్ల గ్రామంలో బద్దం పూలమ్మ సంస్మరణ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీపీఎంను బలోపేతం చేయడానికి బద్దం సోమిరెడ్డి, పూలమ్మ కుటుంబం ఎంతో కృషి చేసిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోట గోపి, నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపెల్లి సైదులు, కందాల శంకర్‌రెడ్డి, పులుసు సత్యం, కల్లెపల్లి భాస్కర్, పూలోజు సైదులు, మూరగుండ్ల లక్ష్మయ్య, మల్లారెడ్డి, పాల్వాయి కవిత, ధనమ్మ, లింగయ్య, చంద్రయ్య, ఎల్లయ్య, ఆశాలు, దేవయ్య, నర్సయ్య, వెంకన్న, సోమయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ



నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్

తిరుమలగిరి : మండల పరిధిలోని తొండ గ్రామంలో నెమురుగొమ్ముల శ్రీధర్‌రావు భార్య రజిత ఇటీవల మరణించారు. దీంతో రజిత కుటుంబ సభ్యులను గురువారం తుంగతుర్తి మాజీ శాసన సభ్యుడు గాదరి కిషోర్‌కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా రజిత చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, దూపటి రవీందర్, సంకెపల్లి నరోత్తమ్‌రెడ్డి, ఉప్పలయ్య, బర్ల వెంకన్న, మల్లయ్య, చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థిని గెలిపించాలి



తుంగతుర్తి : వెలుగుపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న నాయకులు

ఆత్మకూర్(ఎస్) : శాసనమండలి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి పింగిళి శ్రీపాల్ రెడ్డిని మొదటి ప్రాధాన్యత ఓటుతో గెలిపించాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటర్ నమోదుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నమోదు ఫారాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తీగల నరేష్, నాయకులు చంద్రశేఖర్, శివశంకర్, తావూరియా, నరేందర్ రెడ్డి, దయాకర్, సత్యనారాయణ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, శంకర్, శ్రీనివాస్, వీరారెడ్డి, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలి

తిరుమలగిరి : ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి బి.శ్రీపాల్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పీఆర్టీయూ జిల్లా శాఖ అధ్యక్షుడు తంగెళ్ల జితేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి తీగల నరేష్ కోరారు. గురువారం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఓటరు నమోదును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు కె.అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, మండల విద్యాధికారి ఐ.శాంతయ్య, దామెర శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, దయాకర్, ఉపేంద్ర, అశోక్, కృష్ణారెడ్డి, నర్సయ్య, విజయలక్ష్మి, భానుప్రియ తదితరులు పాల్గొన్నారు.

తుంగతుర్తి : నల్లగొండ – ఖమ్మం – వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ టీఎస్ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సంఘం జిల్లా అధ్యక్షుడు తంగేళ్ల జితేందర్ రెడ్డి కోరారు. గురువారం మండల పరిధిలోని వెలుగుపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పీఆర్టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి తీగల నరేష్, శివశంకర్, గుజ్జ భాస్కర్, రాజన్న, ఉపేందర్, చంద్రశేఖర్, దయాకర్, శంకర్, శ్రీరాం, అబ్బయ్య, సుధీర్‌రెడ్డి, ఎలిజబెత్, రఘుపతి, షేక్.బషీర్, శంకర్‌ప్రసాద్, జహీర్‌ఖాన్, కృష్ణారెడ్డి, లింగారావు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో సభ్యత్వం ఇస్తున్న నాయకులు



ఆత్మకూరులో మాట్లాడుతున్న జితేందర్‌రెడ్డి

తిరుమలగిరిని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతా

- ఎమ్మెల్యే మందుల సామేల్



అర్వపల్లి : తిమ్మాపురంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 పథకం కింద రూ.8 కోట్లతో మంచి నీటి ట్యాంకులు, రూ.5.50 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపాలిటీపరిధిలోని అనంతారం, నందాపురం, మాలిపురం గ్రామాలకు త్వరలోనే డబుల్ రోడ్డు నిర్మాణం పనులకు శంకుస్థాపన చేస్తామని అన్నారు. తిరుమలగిరి, మోత్కూరు మున్సిపాలిటీలకు రూ. 10 కోట్ల చొప్పున నిధులు మంజూరయ్యాయని, త్వ రలోనే టెండర్లు పూర్తయి పనులు ప్రారంభమవుతా యని తెలిపారు. తిరుమలగిరి పెద్ద చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేస్తామన్నారు. తిరుమలగిరి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని 30 పడకల ఆస్పత్రిగా మార్చుతామని తెలిపారు. మున్సిపాలిటీ పరి ధిలో మినీ స్టేడియం నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ శాగంటి అనసూయరాములు, కాంగ్రెస్ పార్టీ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్న, పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, పట్టణ శాఖ అధ్యక్షుడు వీరేష్, జమ్మిలాల్, సుంకరి జనార్దన్, బత్తుల శ్రీను, రాము గౌడ్, ఈఈ సత్యనారాయణ, డీఈ రమాదేవి, ఏఈ సురేష్, మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు, కాంట్రాక్టర్ రజనీకాంత్, పలువురు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో రూ.469 కోట్లు రుణమాఫీ

అర్వపల్లి : కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా తుంగతుర్తి నియోజకవర్గంలో ఇప్పటివరకు రైతులకు రూ.469 కోట్లు రుణమాఫీ జరిగిందని ఎమ్మెల్యే మందుల సామేల్ వెల్లడించారు. మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో గురువారం డీసీసీ అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్‌తో కలిసి ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. రూ.1000 కోట్లతో రుద్రమచెరువు వద్ద ఇండస్ట్రియల్ పార్కును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే రుద్రమచెరువును రిజర్వాయర్‌గా మార్చనున్నట్లు చెప్పారు. తిమ్మాపురం-సంగెం-నూతనకల్, వేల్పుచర్ల రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయని, వారం రోజుల్లో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ బీరవోలు సోమిరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ ఇందుర్తి వెంకట్‌రెడ్డి, బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు అనిరెడ్డి రాజేందర్‌రెడ్డి, మోరపాక సత్యం, నర్సింగ శ్రీనివాస్‌గౌడ్, సామ అభిషేక్‌రెడ్డి, గుడిపల్లి మధుకర్‌రెడ్డి, జాజిరెడ్డిగూడెం పీఏసీఎస్ చైర్మన్ కుంట్ల సురేందర్‌రెడ్డి, శిగ నసీర్, మాజీ సర్పంచ్‌లు జీడి వీరస్వామి, పాలెల్లి సురేష్, సంతోష్, తహసీల్దార్ శ్రీనివాసులు, ఏపీఎం మల్లేష్, రత్నం లక్ష్మాజీ, వాసుదేవరెడ్డి, కోటిరెడ్డి, బాలరాజు, బొడ్డు స్వప్న, కర్కాని శైలజ, వీఓఏలు విజయ, చంద్రకళ, నిర్వాహకులు, నాయకులు పాల్గొన్నారు.



తిరుమలగిరిలో సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సామేల్



నాగారం : వర్ధమానుకోటలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

నాగారం : రైతులు ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకొచ్చి ప్రభుత్వం అందించే మద్దతు ధర పొందాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. గురువారం వర్ధమానుకోటలో ఏర్పాటు చేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం ఏ-గ్రేడ్ ధాన్యానికి రూ.2,320, బీ-గ్రేడ్ ధాన్యానికి రూ.2,300 చొప్పున మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. సన్నాలకు రూ.500 బోనస్ అందిస్తుందని తెలిపారు. రైతులు 17శాతంలోపు తేమ ఉన్న ధాన్యాన్ని ఐకేపీ కొనుగోలు కేంద్రాలకు తీసుకరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ ఎ.సురేష్, డీపీఎం ఆంజనేయులు, పీఏసీఎస్ వైస్ చైర్మన్ యానాల ఇంద్రసేనారెడ్డి, ఎంపీడీఓ మారయ్య, ఏఓ కృష్ణకాంత్, డిప్యూటీ తహసీల్దార్ షాహిన్‌బేగం, ఏపీఎం శోభారాణి, సీసీ రామయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నయాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల బుచ్చిబాబు, బీరవోలు సోమిరెడ్డి, మండల అధ్యక్షుడు తొడుసు లింగయ్య, బండగొర్ల జనార్దన్, గంట మహేందర్, బోయిని లింగమల్లు, ఈదుల రమేష్‌చంద్ర, వేముల రాంమూర్తి, మహిళా సంఘాల సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు కృషిచేయాలి

అర్వపల్లి : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల జిల్లా టీం లీడర్ ఈర్ల సైదులు కోరారు. గురువారం వేల్పుచర్లలో తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాల నిషేధం, గంజాయి నియంత్రణ, పారిశుద్ధ్యం, ఆరోగ్యం, ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై కళాప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వెన్నెల నాగరాజు, ఎం. శంకర్, గడ్డం ఉదయ్, శ్రీకాంత్, మేడిపల్లి వేణు, పి. ఉపేందర్, మంజుల, రాధ, స్రవంతి, శిరీష, గ్రామస్తులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

చేతిపంపుల నిర్వహణపై శిక్షణ

పెన్‌పహాడ్ : చేతి పంపుల మరమ్మతుల నిర్వహణపై మంచినీటి సహాయకులు అవగాహన కలిగి ఉండాలని డీఈ పాండు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మంచినీటి సహాయకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. చేతి పంపుల ద్వారా మంచినీటిని సక్రమంగా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యూఏఈ శ్రీనివాస్, ఎంపీఓ సంజీవయ్య, ట్రైనర్‌లు అఖిల్, భీష్మాచారి, మంచినీటి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఓంకార్‌కు నివాళి

అర్వపల్లి : ఎంసీపీఐయూ వ్యవస్థాపకుడు ఓంకార్ వర్ధంతిని అర్వపల్లిలో గురువారం పూలే-అంబేద్కర్ ఆశయ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ఈదురు వీరపాపయ్య, బొడ్డు సైదులు, దిర్శనపు కృష్ణమూర్తి, సురేందర్, కొమారి మల్లయ్య, పరశురాములు, రమేష్, మరిపల్లి సురేష్, అవిలయ్య తదితరులు పాల్గొన్నారు.

నాగారం ఎంపీడీఓగా మారయ్య

నాగారం : నాగారం మండల నూతన ఎంపీడీఓగా కె.మారయ్య గురువారం బాధ్యతలు చేపట్టారు. నాగారం మండల ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా పనిచేసిన ధార శ్రీనివాస్ బదిలీపై మునగాలకు వెళ్లడంతో ఆయన స్థానంలో ఎంపీఓ కె.మారయ్య ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రజల సహకారంతో మండలాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని అన్నారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది నూతన ఎంపీడీఓకు పుష్పగుచ్ఛాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

మద్దిరాల ఏఓగా అనిషా రూహి

మద్దిరాల : మద్దిరాల మండల నూతన వ్యవసాయ అధికారిగా అనిషా రూహి గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు ఇన్‌చార్జ్ ఏఓగా మల్లారెడ్డి పనిచేయగా, ఆయన స్థానంలో ఆమె బాధ్యతలను స్వీకరించినట్లు తెలిపారు.

ప్రయోగాల ద్వారా శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుంది

నూతనకల్ : సైన్స్ ప్రయోగాల ద్వారా విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందుతుందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చింతరెడ్డి రామలింగారెడ్డి అన్నారు. సువెన్ లైఫ్ సైన్సెస్ సహకారంతో అగస్త్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఎర్రపహాడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు సైన్స్ ప్రయోగాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. అయోధ్య, శ్రీనివాస్, శ్రీనివాస్‌రెడ్డి, ఇక్బాల్, సైదులు, వెంకటేశ్వర్లు, స్వరూప పాల్గొన్నారు.

ధ్వంసమైన షెడ్ పరిశీలన

అర్వపల్లి : అర్వపల్లిలో మాగి పరమేష్‌కు చెందిన గొర్రెల షెడ్‌ను ధ్వంసం చేసిన వారిపై పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని మాజీ జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్ డిమాండ్ చేశారు. ధ్వంసమైన షెడ్‌ను గురువారం బీఆర్‌ఎస్ నాయకులతో కలిసి పరిశీలించారు. షెడ్ ధ్వంసంతో పరమేష్‌కు లక్షల రూపాలయ నష్టం వాటిల్లిందని తెలిపారు. ఇలాంటి చర్యలు సరైనవి కావని అన్నారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు కడారి నరేష్, నాయకులు బైరబోయిన పెద్దులు, మామిడాల రాజలింగం, పులి చర్ల ప్రభు, కె.నాగరాజు, ఎ.వెంకన్న, కె.రవీందర్‌నాయక్, ఎం.నరేష్, సాయి, పరమేష్, తదితరులు పాల్గొన్నారు.

‘అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన’

తుంగతుర్తి : రాష్ట్రంలో మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ పాలన అస్తవ్యస్తంగా ఉందని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీని అమలు చేయలేదని అన్నారు. విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని తెలిపారు. ఆయనతో పాటు బీఆర్‌ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, దుర్గాయ్య, ఈరోజీ, వెంకన్న, మేగ్యానాయక్ తదితరులు ఉన్నారు.

ఉపయోగకరమైన పనులనే చేయించాలి

నూతనకల్ : ఉపాధి హామీ పథకం ద్వారా ఉపయోగకరమైన పనులనే చేయించాలని ఏపీఓ మామిడి శ్రీరాములు కోరారు. 2024–25 సంవత్సరంలో చేపట్టే ఉపాధి హామీ పనులపై గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

పదోన్నతిపై వెళ్తున్న న్యాయమూర్తికి ఘన సన్మానం



న్యాయమూర్తిని సన్మానిస్తున్న పోలీసు సిబ్బంది

చివ్వెంల : పదోన్నతిపై కోదాడ సీనియర్ సివిల్ జడ్జిగా వెళ్తున్న సూర్యాపేట జిల్లా కోర్టు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కామిశెట్టి సురేష్‌ను గురువారం కోర్టులో పోలీసు సిబ్బంది శాలువా, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ హేమలత, సీఐలు రాజశేఖర్, సురేందర్‌రెడ్డి, కోర్టు కానిస్టేబుళ్లు ప్రతాప్, రవికుమార్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.